# ఎ.పి.(డిఐఆర్ సిరీస్) సర్క్యులర్ నం. 2 (జూలై 27, 2001)

## భారతీయ రిజర్వు బ్యాంకు

## విదేశీ మారక నియంత్రణ విభాగం

## కేంద్ర కార్యాలయం, ముంబాయి - 400 001

ఎ.పి. (డిఐఆర్ సిరీస్) సర్క్యులర్‌నం. 2

జూలై 27, 2001

విదేశీమారకంలో అధీకృత డీలర్‌లందరికీ

మహాశయా,

### లాటరీ మొదలైన పథకాలలో పాల్గొనడానికి రెమిటెన్స్

భారతదేశంలోని వ్యక్తులు లాటరీలు మొదలైనవాటిలో బహుమతుల గెలుచుకున్నారనీ యుఎస్ డాలర్‌లలో ఫీజుగా కొంత మొత్తాన్ని పంపే ఏర్పాటు చేయమనీ విదేశాల్లోని కొన్ని సంస్థలు, కొంతమందికి తెలియజేస్తున్నట్లు రిజర్వు బ్యాంకు దృష్టికి వచ్చింది.

2. మే 3, 2000వ తేదీనాటి భారత ప్రభుత్వ ప్రకటన జి.ఎస్.ఆర్. 381(E) షెడ్యూల్ 1లోని 3వ అంశాన్ని చూడవలసిందిగా అధికృత డీలర్‌లను కోరడమైంది. ఈ అంశం ప్రకారం, ఇతర అంశాలతోపాటు, లాటరీ టికెట్లకోసం రెమిటెన్స్‌లను నిషేధించడమైంది. అందువల్ల విదేశీ మారకం నిర్వహణ చట్టం 1999 ప్రకారం లాటరీ పథకాలలో పాల్గొనడానికి ఏ రూపంలో అయినా రెమిటెన్స్‌లను నిషేధించడం జరిగిందని ప్రజలకు తగిన విధంగా తెలియజేయమని అధికృత డీలర్‌లకు తెలియజేయడమైంది. అంతేకాకుండా మనీ సర్క్యులేషన్ పథకం లాంటి వివిధ పేర్లతో పనిచేసే లాటరీ లాంటి పథకాలలో లేదా బహుమతి సొమ్ము/అవార్డులు మొదలైనవాటిని సేకరించే నిమిత్తం చేసే రెమిటెన్స్‌లకు కూడా ఈ ఆంక్షలు వర్తిస్తాయి.

3. ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలను విదేశీ మారకం నిర్వహణ చట్టం 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) పరిధిలో జారీచేయడమైంది. ఈ ఆదేశాలను ఉల్లంఘించడం లేదా పాటించకపోవడం అనేది చట్టం పరిధిలో నిర్ణయించిన జరిమానాలకు లోబడి ఉంటుంది.

మీ విశ్వసనీయులు

(కె.జె. ఉదేషి)

చీఫ్ జనరల్ మేనేజర్